ప్రజాశక్తి
మంగళవారం 22 ఏప్రిల్ 2025
5
విజయనగరం

జిల్లా యువజన అధికారిగా భరత్‌కుమార్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారిగా నులకసవళ్ళ ప్రేమ్‌భరత్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యాన జరిగే కార్యక్రమాలను కలసికట్టుగా జయప్రదం చేయాలని తెలిపారు. గతంలో వెల్లూరులో డివైఒగా పనిచేస్తూ ఇక్కడికి రావడం ఆనందంగా ఉందన్నారు.

నిధులు కేటాయించకుండా నీళ్లెలా వస్తాయో?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

పూర్తికాని రామతీర్థ సాగర్ ప్రాజెక్టు

నిధులు కేటాయించరు గానీ తమది భగీరథ ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పేసుకుంటారు పాలకులు. అచ్చంగా అటువంటి నిర్లక్ష్యానికి గురైనదే జిల్లాలోని రామతీర్థసాగర్ ప్రాజెక్టు. సాగునీరు, విజయనగరానికి తాగునీరు ఇస్తామంటూ దాదాపు 20ఏళ్ల క్రితం చేపట్టిన ఈ ప్రాజెక్టుకు నేటికీ అతీ గతీ లేకుండా పోయింది. కార్పొరేట్ శక్తుల కోసం భోగాపురంలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కోసమైనా నిర్మాణ పనులు పూర్తిచేస్తారా? అని కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈనేపథ్యంలో జిల్లాకు వస్తున్న రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి నిధుల కేటాయింపు, ఖర్చు, చిత్తశుద్ధి వంటి అంశాలు సవాలుగా నిలిచాయి.

- 20ఏళ్లగా నేల విడిచి సాము చేస్తున్న ప్రభుత్వాలు
- ఎయిర్‌పోర్టు కోసమైనా ప్రాజెక్టు పూర్తిచేసేనా?
- నేడు రామతీర్థసాగర్ పనులు పరిశీలించనున్న జలవనరులశాఖా మంత్రి

జిల్లాలోని నాలుగు మండలాల్లో 24వేల ఎకరాలకు సాగునీరు, విజయనగర వాసులకు తాగునీటి అవసరాల కోసం 2005లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది. ఆ తరువాత ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ తగినంతగా నిధులు కేటాయించకపోవడం, కంటితుడుపు కేటాయింపుల్లోనూ ఖర్చు అరకొరగానే ఉండడం, రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడం వల్ల నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.807.55కోట్లు అవసరం కానున్నట్టు అధికారులు ప్రతిపాదనలు రూపొందించగా, కేవలం రూ.64కోట్లు మాత్రమే ఇటీవల బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించింది. అందులోనూ ఖర్చు ఎంత వరకు చేస్తారన్నది వేచిచూడాల్సిందే. ప్రాజెక్టు ప్రారంభం నుంచి ప్రభుత్వం చేసిన ఖర్చులు ఒక్కసారి పరిశీలిస్తే 2004-09 నుంచి 2009 నుంచి 2014 వరకు వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 120.3కోట్లు కేటాయించగా 2014-15లో అధికారంలో ఉన్న టిడిపి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకు కేవలం రూ.103.58కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి కూడా మొత్తం ఆరు బడ్జెట్ సమావేశాల ద్వారా రూ.172 కోట్లు కేటాయించినప్పటికీ ఖర్చుచేసింది కేవలం రూ.104.45 కోట్లు మాత్రమే. దీన్నిబట్టి దాదాపు ప్రభుత్వాలన్నీ ఈ ప్రాజెక్టు నిర్మాణంపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించాయి. మరో మాటలో చెప్పాలంటే పాలకపార్టీలు ఎన్నికల హామీగా వాడుకుంటున్నాయి. దీంతో, గుర్ల చంపావతి నదిపై షట్లర్ల నిర్మాణ పనులు దాదాపు 90శాతం పూర్తయినప్పటికీ, కాలువలు, జలాశయం పనులు అరకొరగానే సాగాయి. కేవలం ఈ పనుల కోసమే రూ.506.01కోట్లు అవసరం కాగా, భూసేకరణకు రూ.127.79కోట్లు, పునరావాస కల్పనకు రూ.173.75 కోట్లు అవసరం కానున్నట్టు అధికారుల నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

ఇదీ నిర్వాసితుల సమస్య

ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నెల్లిమర్ల మండలం కోరాడపేట, పడాలపేట, ఆత్మారామునిఅగ్రహారం గ్రామాలను పూర్తిగా ముంపు ప్రాంతాలుగా గుర్తించారు. సారిపల్లి వాసులు పూర్తిగా భూములు కోల్పోతారని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. భూములన్నీ పోయాక ఊళ్లో ఉండి తామేం చేస్తామన్నది సారిపల్లి వాసుల వాదన. ఈ నేపథ్యంలో తమను ప్రత్యేకంగా ఆదుకోవాలంటూ ఆ గ్రామస్తులు కోరారు. ఇందుకు నాటి కాంగ్రెస్, అనంతరం అధికారంలోకి వచ్చిన టిడిపి, గత ఏడాది దిగిపోయిన వైసిపి ప్రభుత్వాలు కూడా అంగీకరించాయి తప్ప, ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. అటు పూర్తి ముంపు గ్రామాల గురించి కూడా పట్టించుకోలేదు. ప్రభుత్వం గుర్తించిన మూడు ముంపు గ్రామాల నిర్మాణ విలువ (స్ట్రక్చరల్ వ్యాల్యూ) రూ.34.46 కోట్లుగా అప్పట్లో లెక్కించారు. ప్రస్తుతం దీని విలువ సుమారు నాలుగు రెట్లు పెరిగి ఉంటుంది. కోరాడపేటలోని 171 కుటుంబాలవారికి పునరావాస కాలనీ నిర్మించేందుకు చాలా ఏళ్ల క్రితమే 19.6 ఎకరాల భూమిని గుర్తించారు. ఇంటి నిర్మాణానికి రూ.2.84 లక్షలు చొప్పున మంజూరు చేస్తామంటూ అప్పట్లో ఇచ్చిన హామీని గాలికి వదిలేశారు. ఇక పడాలపేట, ఎటి అగ్రహారం గ్రామాల నిర్వాసితులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద కుటుంబానికి రూ.6.75 లక్షల చొప్పున చెల్లించేందుకు 2012 నాటి ప్రభుత్వం ప్రతిపాదించగా నిర్వాసితులు ఇందుకు సమ్మతించారు. ఈ లెక్కన రెండు గ్రామాల్లోని 648 కుటుంబాలకు మొత్తం రూ.43.74 కోట్ల మేర విడుదల చేయాలి. అది కూడా అమలుకు నోచుకోలేదు. సారిపల్లి గ్రామంలోని ప్రజలంతా ఇళ్లు తప్ప సర్వం కోల్పోతున్నందున ప్రత్యేక ఆర్థిక సాయం చేస్తామంటూ గతంలో టిడిపి ప్రభుత్వమే చెప్పింది. అది ఇప్పటికీ అమలు కాకపోవడం గమనార్హం. అయితే రైతులు, విజయనగరం వాసుల కోసం కాకపోయినా, కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే భోగాపురం ఎయిర్‌పోర్టు అవసరాల కోసం రామతీర్థసాగర్ పూర్తిచేసే అవకాశాలు ఉన్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. బహుశా అందుకే రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ మంత్రి వస్తున్నారేమో? అని పలువురు చర్చించు కుంటున్నారు.

నేడు మంత్రి నిమ్మల రాక

రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8.30 గంటలకు విజయ నగరంలో బయలుదేరి గుర్ల మండలంలో నిర్మితమవు తున్న తారకరామ తీర్థసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టు బ్యారేజ్ పనులను పరిశీలిస్తారు. అక్కడినుంచి 9.30గంటలకు బయలు దేరి, కుమిలి వద్ద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులను పరిశీలిస్తారని, 11 గంటలకు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం సుమారు 1.30కు బయలుదేరి శ్రీకాకుళం జిల్లా టెక్కలి వెళ్తారని పేర్కొన్నారు.

ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

రైతులకు పరిహారం చెల్లించాలి

రైతుసంఘం ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జాతీయ రహదారి-516బి పెందుర్తి నుండి బొడ్డవర, ఎస్.కోట, కొత్తవలస బై పాస్ రోడ్డు లోభూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ రైతుసంఘాల ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, నాయకులు ఎం.రమణ, గొంప కృష్ణమూర్తి మాట్లాడుతూ పెందుర్తి నుంచి బొడ్డవరకు వరకు చేపడుతున్న భూసేకరణలో ఎస్.కోట మండలం వెంకట రమణ పేట, కొత్తూరు, ఎస్.కోట, సీతంపేట గ్రామాలు సన్న, చిన్న కారు రైతులకు ఉన్న కొద్దిపాటి భూమిని కోల్పోతున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువలో కూడా అనేక మంది రైతులు భూమి మొత్తం కోల్పోయి జీవనాధారం కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇస్తామంటున్న పరిహారంతో కోల్పోయిన భూమిలో 30శాతం భూమి కూడా రాదన్నారు. ఎస్.కోటలో ఇప్పుడు వున్నరోడ్డు వెడల్పు చేసుకుంటే ప్రతిపాదిత రోడ్డుకు ఎంక్రోచ్ మెంట్లు తొలగించి న భూసేకరణ చేయకుండా రోడ్డు వెడల్పు సరిపోతుం దన్నారు. ప్రత్యామ్నాయ రోడ్డునుమార్చే విధంగా చేయాలని, లేదంటే మెరుగైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్తుత మార్కెట్ విలువకు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ విలువకు 5 నుండి 10రెట్లు వ్యత్యాసం వున్నందున, ప్రవేటు మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకొని 2013 భూసేకరణ ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరారు.

అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటనను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల నిరసన

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వ్యాన్స్ భారత పర్యటనను నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యాన సోమవారం నిరసన తెలిపారు. జెడి వ్యాన్స్ గో బ్యాక్, భారత దేశం అమ్మకానికి సిద్ధంగా లేదు, దేశాన్ని కాపాడుకోవాలి అంటూ నినాదాలు చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు మన దేశంలో దిగుమతి సుంకాలను తగ్గించాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. భారత ప్రధాని మోడీ దేశ రైతులు, ప్రజలకు నష్టం కలిగించే ఒప్పందాలకు పూనుకుంటూ ద్రోహం చేస్తున్నారని, ఇప్పటికైనా దేశ ప్రయోజనాలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లోకవరపు అది నారాయణ మూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడు అప్పారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్, సిఐటియు నాయకులు ముత్యాలు, రైతు సంఘం జిల్లా నాయకులు తమ టాపు పైడి నాయుడు, గంగు నాయుడు, తదితరులు పాల్గొన్నారు

పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

ప్రజాశక్తి-బొబ్బిలి

బొబ్బిలి పోలీసు స్టేషన్లో 2024లో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కింతలాంబ గ్రామానికి చెందిన కిల్లక మోహనరావు (29)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి పదేళ్ల జైలు శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పుచెప్పారు. గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన 16 ఏళ్ల బాలిక పార్వతీపురం పట్టణంలో ఏకలవ్య స్కూల్లో చదువుతోంది. ఆమె అవసరాల కోసం తన మామయ్యను రూ.3వేలు కావాలని అడుగ్గా తన మామయ్య ఫోన్ ఫే ద్వారా బొబ్బిలిలో ఉంటున్న నిందితుడు మోహనరావుకు పంపాడు. ఆ డబ్బులు తీసుకొనేందుకు ఆమె పార్వతీపురం నుండి బొబ్బిలికి వచ్చి, పట్టణంలో ఉంటున్న తన మామయ్య స్నేహితుడు కిల్లక మోహనరావు వద్దకు వెళ్ళగా, డబ్బులు ఇస్తానని చెప్పి ఆమెను తన రూమ్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని తన మామయ్యతో చెప్పగా వెంటనే 112 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయగా పార్వతీపురం పోలీసులు వచ్చి రిపోర్టు తీసుకొని జీరో ఎఫ్ఐఆర్‌నమోదు చేశారు. బొబ్బిలి పోలీసులు కేసు విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి పదేళ్ల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అంతేకాకుండా బాధితురాలి కుటుంబానికి రూ.5లక్షల నష్ట పరిహారం మంజూరు చేయాలని అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు.

జిందాల్ అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిందాల్ యాజమాన్యం విధించిన అక్రమ లాకౌట్‌ను ఎత్తి వేయాలని, కార్మికులందరికీ పూర్తిగా జీతాలు చెల్లించాలని కోరుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కార్మిక సంఘాల జెఎసి నాయకులు అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు. జిందాల్ స్టెయిన్లెస్ స్టీల్ లిమిటెడ్ కంపెనీలో 321 మంది కార్మికులు పని చేస్తున్నారని, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ప్రభుత్వానికి తెలియజేయకుండా యాజమాన్యం అకస్మాత్తుగా లాకౌట్ విధించి కార్మికులను రోడ్డు మీద పడేవేసిందని తెలిపారు. వెంటనే జోక్యం చేసుకొని యాజమాన్యం చేస్తున్న దుర్మార్గాన్ని ఖండిస్తూ చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్‌నుకోరారు. ంపెనీ తెరిపించి కార్మికులందరికీ ఉపాధి కల్పించాలని కార్మికశాఖ అధికారులు జాయింట్ మీటింగ్‌లో ఆదేశించినా యాజమాన్యం దిక్కరిస్తోందని తెలిపారు. వినతి ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, టిఎన్‌టియుసి నాయకులు కె.సన్యాసిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.అప్పారావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు బి.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌కు వినతినిస్తున్న కార్మిక సంఘాల జెఎసి నాయకులు

పిజిఆర్ఎస్‌కు 205 వినతులు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు 205 వినతులు అందాయి. కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , జేసి సేతు మాధవన్, డిప్యూటీ కలెక్టర్లు మురళీ , ప్రమీల గాంధీ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 205 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 138 వినతులు ఉన్నాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ సమీక్షిస్తూ గడువు లోపలే వినతులను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. సమాధానాలు నాణ్యంగా ఉండాలని, రీ ఓపెన్ కేసులు ఉండకూడదని తెలిపారు.

ఉపకరణాలు పంపిణీ

జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆర్థిక సౌజన్యంతో రూ.63 లక్షలు విలువగల ఉపకరణాలను 18 మంది వికలాంగులకు కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. డిగ్రీ ఆపై కోర్సులు రెగ్యులర్ గా చదువుచున్న 29 మంది వికలాంగులకు ల్యాప్‌టాప్‌లు, మూగ చెవిటి అభ్యర్ధులకు రూ. 60వేలు విలువ గల 6 టచ్ ఫోన్లు, 2 మూడు చక్రాల సైకిళ్ళు, 2 వీల్ చైర్లు పంపిణీ చేశారు.

ఎసిబి పేరిట అధికారులకు బెదిరింపు కాల్స్

ఉద్యోగుల నుంచి రూ.75వేలు వసూలు

ప్రజాశక్తి-డెంకాడ

ప్రభుత్వ అధికారులే లక్ష్యంగా కొంతమంది ఎసిబి అధికారులపేరుతో ఫోన్లలో బెదిరింపులకు పాల్పడి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఘటన వెలుగు చూసింది. ఈనెల 17న స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా విఆర్ఒను ఎసిబి అధికారులు పట్టుకున్నారు.ఇదే అదునుగా భావించిన కొందరు ఎసిబి అధికారులమని చెప్పి ఆ మరుసటి రోజు నుంచి మండలంలో ఉన్న ప్రభుత్వ అధికారులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారు. అంతేకాకుండా మండల స్థాయిలో ఒక అధికారికి ఫోన్ చేసి మిగతా అధికారులందరికీ లైన్ కలపమని చెప్పి బెదిరించారు. మూడు రోజుల క్రితం మండల స్థాయిలో ఉన్న రెవిన్యూ అధికారికి ఫోన్ చేసి ఎసిబి డిఎస్పిని మాట్లాడుతున్నానని చెప్పి బెదిరించడమే కాకుండా ఆస్తులు వివరాలు, జీతం వివరాలు అడిగి మిమ్మల్ని అరెస్ట్ చేయడానికి వస్తున్నాం అని చెప్పి బెదిరించారు. దిగువ స్థాయి అధికారులందరికీ ఫోన్ చేసి లైన్ కలపాలని బెదిరించడంతో ఆందోళనకు గురైన ఆ అధికారి మండల స్థాయిలో మరో అధికారికి ఫోన్ చేసి నకిలీ ఎసిబి అధికారులకు లైన్ కలిపారు. దీంతో తన పైనున్న అధికారి ఫోను నెంబర్ ద్వారా కాల్ రావడంతో వారంతా లైన్‌లోకి వచ్చారు. వీరందరినీ 'ఏయే ఉద్యోగాలు చేస్తున్నారు. ఆస్తుల వివరాలు, ఎక్కడెక్కడ ఆస్తులున్నాయి. బ్యాంకు బ్యాలెన్సు ఎంత?' అంటూ బెదిరించారు. ఇప్పుడే మిమ్మల్ని అరెస్ట్ చేయడానికి వస్తున్నామని భయపెట్టి వారి నుంచి రూ.75వేలు తమ అకౌంట్‌లోకి వేయించుకున్నారు. ఆ తరువాత ఆ ఫోన్ నెంబర్‌కు మండల స్థాయి అధికారులు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడం, ఎకౌంట్ నెంబర్ నకిలీ నెంబర్ అని తేలడంతో అధికారులు తెల్లముఖం వేశారు. దీంతో నకిలీ ఎసిబి వారిపై క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

బెదిరింపులకు పాల్పడిన నకిలీ మావోయిస్టు అరెస్టు

ప్రజాశక్తి-విజయనగరంకోట

నగరంలో ప్రముఖ వ్యక్తులకు నక్సలైటు పేరుతో బెదిరింపు లేఖలు పంపి, డబ్బు దోచుకోవడానికి ప్రయత్నించిన నకిలీ మావోయిస్టు పెందుర్తి మండలం చినముషిడివాడకు చెందిన కుచ్చర్లపాటి వెంకట బంగార్రాజును వన్ టౌన్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పి ఎం.శ్రీనివాసరావు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పీపుల్స్‌వార్ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్, యాక్షన్ కమిటీ కామ్రేడ్ సాయన్న అలియాస్ బిర్సా పేరుతో బెదిరింపు లేఖలను విజయనగరంలోని ఇద్దరు ప్రముఖులకు పంపి, ఒకరిని రూ. 25లక్షలు, మరొకరిని రూ. 20లక్షలు డబ్బులు డిమాండు చేసినట్లుగా సంబంధిత వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్‌పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన విజయనగరం వన్ టౌన్ పోలీసులు పలు సిసి ఫుటేజులను పరిశీలించి, సాంకేతికత ఆధారంగా బెదిరింపు లేఖలు పంపిన వ్యక్తిని పెందుర్తి మండలం చినముషిడివాడకు చెందిన కుచ్చర్లపాటి వెంకట బంగార్రాజు గా గుర్తించారు. అతడి కదలికలపై నిఘా పెట్టారు. నగరంలోని బాలాజీ జంక్షను వద్ద వన్ టౌన్ పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా బంగార్రాజును అరెస్టు చేసి, అతను వినియోగిస్తున్న మోటారు సైకిలు, విప్లవ సాహిత్యం, మొబైల్ ఫోను, ముఖం కనిపించకుండా వినియోగించిన హెల్మెట్ ను సీజ్ చేశారు. ఈ తరహా నేరాలకు ఎవరు పాల్పడితే ఉపేక్షించేది లేదని, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని డిఎస్పి హెచ్చరించారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన సిఐ ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ బి. సురేంద్ర నాయుడు, హెచ్‌సి ఎ.రమణరావు, కానిస్టేబుళ్లు పి.శివశంకర్, ఎన్.గౌరీశంకర్‌లను డిఎస్పి అభినందించారు. సమావేశంలో సిఐ ఎస్.శ్రీనివాస్, పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని ఎండిఎం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జొన్నవలస జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, బిల్లులు, గౌరవ వేతనాలు బకాయిలు వెంటనే చెల్లించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సంఘం కార్యదర్శి బి.సుధారాణి, సి ఐ టియు నాయకులు ఎ.జగన్మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ జొన్నవలస హైస్కూల్లో గత 17ఏళ్లగా పనిచేస్తున్న దుర్గాదేవి సేవా సంఘం సభ్యులను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులపై ఏప్రిల్ 14న బలవంతంగా సంతకాలు పెట్టించి మరో స్వయం సహాయక సంఘానికి వంట బాధ్యతలు అప్ప చెప్పడం బాధాకరమన్నారు .కార్మికులపై రాజకీయ తొలగింపులు, వేధింపులు ఆపాలనీ, తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని, నవంబర్ నుంచి పెరిగిన బిల్లులు ఏరియర్స్ తో సహ చెల్లించాలని డిమాండ్ చేవారు. ధర్నాలో స్వప్న, ధనలక్ష్మి, మంగ, లక్ష్మీ, అప్పయమ్మ, సత్యవతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం : కమిషనర్

విజయనగరంటౌన్ : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు తమ సమస్యలపై కమిషనర్ పల్లి నల్లనయ్యకు వినతులు అందజేశారు. వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులకు కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎసిపి రమణమూర్తి, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తలసేమియా రోగులకు ఉచితంగా రక్తం

ప్రజాశక్తి-విజయనగరం

తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నుంచి ఉచితంగా రక్తాన్ని పొందచ్చునని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ కె.ఆర్.డి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. రక్తం అవసరమైనవారు కలెక్టరేట్ దరి, కంటోన్మెంటు నీళ్లట్యాంకు సమీపంలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకును సంప్రదించి అవసరమైన గ్రూపు రక్తాన్ని పొందవచ్చునని సూచించారు. వీరికి డోనర్ అవసరం లేదని, ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజులను కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

30లోగా అభ్యంతరాల స్వీకరణ : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-విజయనగరంకోట

రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం, రాష్ట్రీయ కిశోర స్వస్త్య కార్యక్రమంలో భాగంగా ఈనెల 3న ప్రకటించిన వివిధ పోస్టులకు అభ్యర్ధుల నుండి అభ్యంతరాలను ఈనెల 30లోగా స్వీకరిస్తామని డిఎంహెచ్ఒ డాక్టర్ జీవనరాణి తెలిపారు. అభ్యర్థులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఆదేశాలతో ఆదివారం రాత్రి రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు అధికారులు, సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు. వన్‌టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యాన నగరంలోనిపలు రూట్లలో 178 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 4 కేసులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 2 కేసులు పెట్టారు. రాత్రి 11 గంటలు తరువాత సహేతుకమైన కారణం లేకుండా సంచరిస్తున్న యువతకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీ చేశారు. తనిఖీల్లో రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ముగ్గురు ఎస్ఐలు, వన్ టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎపి ప్రైవేట్ (అన్-ఎయిడెడ్) పాఠశాలల్లో అర్‌టిఇ యాక్ట్ 2009 ప్రకారం పేద విద్యార్థులకు 1వ తరగతిలో 25శాతం ఉచిత సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయించేందుకు మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ ఉత్తర్వులు అనుసరించి డిఇఒ యు.మాణిక్యం నాయుడు, సర్వశిక్ష ఎపిసి ఎ.రామారావు ఒక ప్రకటన విడుదల చేశారు. అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితుల పిల్లలు, వికలాంగులు 5శాతం, ఎస్సీలకు, పదిశాతం ఎస్‌టిలకు, 10శాతం బిసి, మైనార్టీ, ఒసికి చెందిన పిల్లలకు 6శాతం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వికలాంగుల క్రీడల్లో యశ్వంత్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

వికలాంగుల క్రీడా పోటీలలో ఇనుముల .యశ్వంత్ బంగారు పతకం సాధించాడు. విద్యాశాఖ-సమగ్ర శిక్ష ప్రాజెక్టు, రాష్ట్ర స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ ఆధ్వర్యంలో నూజివీడులోని అగిరిపల్లి హీల్ పారడైజ్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్ -2025 క్రీడా పోటీలు ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ప్రజ్ఞా వైకల్యం, ఆటిజం, డౌన్ సిండ్రోమ్, మస్తిష్క పక్షవాతం వంటి వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు జరుగు ఈ పోటీలలో విజయనగరం జిల్లా నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. మొదటిరోజు జరిగిన పోటీలలో యశ్వంత్ 50 మీటర్ల క్రిపుల్డ్ వాక్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. యస్వంత్ తెర్లాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా యశ్వంత్ ను జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్య నాయుడు మరియు సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ.రామారావు, సెక్టోరియల్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

సమస్యలకు తక్షణ పరిష్కారం : ఎస్‌పి

ప్రజాశక్తి-విజయనగరం కోట

సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్‌పి వకుల్‌జిందాల్ ఆదేశించారు. సోమవారంజిల్లా పోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించారు. బాధితెల సమస్యలు విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్‌బి సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్‌కె చౌదరి, డిసిఆర్‌బి ఎస్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే డిఎస్‌సి నోటిఫికేషన్ : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాష్ట్రంలో నిరుద్యోగులు ఐక్యంగా అనేక పోరాటాలు చేయడం ద్వారానే ప్రభుత్వం డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసిందని డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ హరీష్, ఉపాధ్యక్షులు సతీష్ తెలిపారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ నోటిఫికేషన్ కు సంబంధించి భవిష్యత్తులో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో 30వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా కేవలం 16,347 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డిఎస్‌సి గురించి రాష్ట్ర ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. పిఇటి పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పోరాటాల సందర్భంగా డివైఎఫ్ఐ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

నేడు జిన్నాంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గజపతినగరం

మండలంలోని జిన్నాం గ్రామంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సహయ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యదర్శి రేవంత్ తెలిపారు. సహయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో జరుగుతున్న ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు..ఈ శిబిరంలో ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

కాలం చెల్లిన నిర్మాణాలు తొలగించుకోవాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పురాతన కట్టడాలు, కాలం చెల్లిన నిర్మాణాలు ప్రజా రక్షణ దృష్ట్యా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. నగరంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి ఉన్న ప్రహరీ గోడను ఆయన ఆదేశాల మేరకు ప్రణాళిక సిబ్బంది సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అటువంటి నిర్మాణాలను తక్షణమే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నోటీసులు జారీ చేశామన్నారు. ఎవరైనా పురాతన భవనాలు, కాలం చెల్లిన నిర్మాణాలు ఉన్నట్లయితే అట్టి వాటిని ప్రజా రక్షణ నిమిత్తం తొలగించుకోవాలని సూచించారు.

ఉత్సాహంగా ఎంఆర్ కళాశాల ఫేర్‌వెల్‌డే

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల చివరి సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని వారి జూనియర్లు అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రాచార్యులు డాక్టర్ జి. జనార్ధన్ నాయుడు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పదవీ విరమణ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్. తిరుపతి నాయుడు విచ్చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి, తమ జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి డాక్టర్ తిరుపతి నాయుడు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, జీవితంలో ప్రాధాన్యతగల అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఇంతేకాకుండా, ఇతర విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేస్తూ, కృషి, నిబద్ధత, నిజాయితీ వంటి విలువలకి కట్టుబడి తమ జీవితాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సంగీత, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

పార్కింగ్ స్థలాలు యథావిధిగా ఉంచాలి

ప్రజాశకి-విజయనగరం టౌన్

నగరంలోనూ, పలు మండల కేంద్రాల్లోను ఆటో పార్కింగ్ స్థలాలు యథావిధిగా కొనసాగించాలని, పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ విజయదుర్గా ఆటో వర్కర్లు యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆటో కార్మికులు ధర్నా చేశారు. ఈనేపథ్యంలో ధర్నా వద్దకు వచ్చిన డి.ఎస్.పి. శ్రీనివాసరావు యూనియన్ ప్రతినిధులతో చర్చించి 2007లో కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే కొనసాగించుకోవచ్చునని, ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడి ఆటో కార్మికులపై వేధింపులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ధర్నా విరమించారు. భవిష్యత్తులో అధికారులు ఇచ్చిన హామీలను ఉల్లంఘిస్తే పోరాటాలు చేయక తప్పదని నాయకులు తెలిపారు. ధర్నాలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నీలాపు అప్పలరాజు రెడ్డి, రెడ్డి నారాయణరావు, నాయకులు బాలి సన్యాసిరావు, చెన్నా ధర్మ, కంది రాము. తర్లాడ శ్రీధర్, గేదెల నారాయణరావు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ఆలయానికి బొత్స కుటుంబం విరాళం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

సారిపల్లి ఆలయానికి బొత్స కుటుంబ సభ్యులు విరాళం అందజేశారు. సోమవారం సారిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి నూతన దేవాలయానికి నియోజకవర్గ నాయకులు బొత్స లక్ష్మణరావు, బొత్స చైతన్య లక్ష రూపాయిలు విరాళంగా తన స్వగృహంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

నేచురల్ స్టాల్స్ ఏర్పాటు

ప్రజాశక్తి - డెంకాడ

స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఎపి సిఎన్ఎఫ్, సెర్ప్, డెంకాడ ఎఫ్‌పిఒ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ప్రదర్శనకు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రసాయనిక ద్రవ్యాలు లేకుండా పూర్తి స్వచ్ఛమైన, ప్రకృతి సిద్ధ పద్ధతుల్లో పండించిన వివిధ తైలు ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, మిగతా ఆహార పదార్థాలను ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనలో ప్రకృతి సిద్ధంగా పండించిన బెండకాయ, దోసకాయ, కాకరకాయ, టమోటా, వంకాయ, మునగ ఆకులు, తోటకూర, చుక్కకూర వంటి కూరగాయలు, ఆకు కూరలు పెద్ద సంఖ్యలో ప్రదర్శించారు. వీటిని చూడటానికి వచ్చిన స్థానిక ప్రజలు వాటిపై మంచి ఆసక్తి చూపి, వాటిని కొనుగోలు చేశారు. పర్యావరణాన్ని రక్షించడంలో, మానవ ఆరోగ్యానికి మేలు చేకూర్చడంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రాముఖ్యతను అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్, ఎఫ్‌పిఒ ఎపిఎం గురుమూర్తి, ఐసిఆర్‌పి సభ్యులు శ్రీదేవి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్‌స్టేషన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి- శృంగవరపుకోట

స్థానిక ఆర్‌టిసి డిపో పరిధిలో గల కొత్తవలస ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో డిపో మేనేజర్ కె.రమేష్ బస్సు స్టేషన్ తనిఖీలో భాగంగా తన సిబ్బందితో వచ్చి బస్టేషన్, పార్సెల్ కౌంటర్‌ను సోమవారం తనిఖీ చేసి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యం కోసం బస్సు స్టేషన్ లో 'ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్' సౌజన్యంతో మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, కంట్రోలర్ టి.రాములు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మ యోజన కింద రుణాలు

ప్రజాశక్తి- బాడంగి

పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఆకులకట్ట గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు రుణాలు మంజూరైనట్లు సర్పంచ్ ఉయ్యాల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కార్యాలయంలో పిఎం విశ్వకర్మ యోజన కిట్లును ఆయన పంపిణీ చేశారు. శిక్షణలో సాధించిన నైపుణ్యంతో ఉపాధి పొందుతూ మరో ముగ్గురికైనా ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. యూనిట్ల స్థాపనకు ఎటువంటి పూచీకత్తు లేకుండా రుణాలను అందజేశారన్నారు. ఎవరికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే ఆ రంగంలో పిఎం విశ్వకర్మ యోజన కింద రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి - రామభద్రపురం

రెవెన్యూ అసోషియేషన్ బొబ్బిలి డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన తహశీల్దార్ ఆకుల సులోచనారాణిని రోటరీక్లబ్ జిల్లా చైర్మన్, కారుణ్య ఫౌండేషన్ అధ్యక్షులు జేసి రాజు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్‌గా ఉత్తమ సేవలు అందిస్తూ, సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న సులోచనారాణికి ఈ పదవి దక్కడం సముచితమన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నం, ఎఒ సన్యాసిరావు, హౌసింగ్ ఎఇ వెంకటేష్, ఇఒపిఆర్‌డి వెంకటరమణ పాల్గొన్నారు.

నీటిలో క్లోరిన్ శాతం పరిశీలన

ప్రజాశక్తి- మెరకముడిదాం

మండలంలోని గర్భాం పంచాయతీలో ఒహెచ్ఎస్ఆర్ వద్ద నీటిలో క్లోరిన్ శాతాన్ని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శివబాబు సోమవారం పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులు నుండి వేసవి దృష్ట్యా గొట్టిపల్లి, ఎం.గదబవలస, ఎం. రావివలస, రామాయవలస గ్రామాల్లో పైప్‌లైన్, మంచి నీటి కొళాయిల మరమ్మతులు చేపడుతున్నారని ఈ నేపథ్యంలో నీటి పరీక్ష చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

గృహనిర్మాణ శాఖ ఎఇగా వెంకటేష్

ప్రజాశక్తి - రామభద్రపురం

మండల గృహనిర్మాణ శాఖ ఎఇగా మత్స వెంకటేష్ సోమవారం విధుల్లో చేరారు. గత కొన్నాళ్లుగా ఇక్కడ ఈ పోస్ట్ ఖాళీగా ఉంది. బొబ్బిలి హౌసింగ్ డివిజన్ ఆఫీసులో ఎఇగా చేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడకి వచ్చి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అమలు చేస్తూ అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని గృహ నిర్మాణ దారులకు బిల్లులు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. సిబ్బందితో సమన్వయంగా ఉంటూ అన్ని ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా పంపిణీకి కృషి చేస్తామన్నారు.

బాలల ఎదుగుదలకు కృషి : పీడీ

ప్రజాశక్తి- గంట్యాడ

ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలోనూ బాలలు ఎదుగుదల కోసం సూపర్‌వైజర్లు, ఆయాలు కృషి చేయాలని ఐసిడిఎస్ పీడీ రుక్సాన్ బేగం కోరారు. సోమవారం రామవరంలో జరిగిన పోషక పక్షోత్సవాలు కార్యక్రమంలో ఆమె పాల్గొని పిల్లల ఎత్తు బరువు ఊబకాయిలను గుర్తించి పోషక పదార్థాలను అందించాలని సూచించారు. 0-59 నెలలు వయసు గల పిల్లల ఎదుగుదల అంచనా వేసి వారిపై బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. గృహ సందర్శన చేసి గర్భిణులకు జాగ్రత్తలను చెప్పాలన్నారు. ఆపరేషన్ కాకుండా నార్మల్ ప్రసవాలు అవ్వడానికి కృషి చేయాలని సూచించారు. మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో జాయిన్ చేసి 5 సంవత్సరాలు పూర్తయిన వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యులు హేమలత మాట్లాడుతూ గర్భంలో ఉన్నప్పటి నుంచి రెండు సంవత్సరాలు వరకు బేబీని జాగ్రత్తగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమణమూర్తి, వెలుగు ఎపిఎం సులోచన దేవి, వెలమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ అల్లు విజయ్‌కుమార్, సర్పంచ్ పీరు బండి పద్మావతి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంట్యాడ: సమావేశంలో మాట్లాడుతున్న పీడీ రుక్సాన బేగం

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

బొబ్బిలి: పౌష్టికాహారాన్ని తీసుకుంటే రక్తహీనతని నివారించగలమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ అన్నారు. పట్టణంలోని సోమవారం రామన్నదొరవలస, గొల్లపల్లిలో పోషణ పక్వాడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత నివారణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని గర్భిణులు, మహిళలను కోరారు. అనంతరం గర్భిణులకు సీమాంతం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కాకల గోవిందమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతులు ఆరోగ్యంగా ఉండాలి: ఎమ్మెల్యే

కొత్తవలస: గర్భిణులు, బాలింతలను ఆరోగ్యంగా ఉంచడానికి మనమంతా కృషి చేయాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. సోమవారం సిడిపిఒ ఆర్ ఉమాదేవి ఆధ్వర్యంలో వియ్యంపేట ఐసిడిసి ప్రాజెక్టు పరిధిలో పౌష్టికహార పక్షోత్సవాలు నిర్వహించారు. ప్రాజెక్ట్ పరిధిలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అన్నప్రాసనలు, పౌష్టికహార ప్రదర్శన నిర్వహించారు. కొత్తవలస వైద్యాధికారి షీతల్ వర్మ మాట్లాడుతూ బరువు తక్కువ వున్నా పిల్లలని ఎన్ఆర్‌సికి పంపించాలని కార్యకర్తలకు సూచించారు. గర్భిణులు, బాలింతలు 7 నెలలు నుండి 6 సంవత్సరాల పిల్లలు వరకూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికహారం తీసుకోవాలన్నారు. మొదటి 1000 రోజులు సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఒ లక్ష్మీభాయ్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిందాల్ అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి - కొత్తవలస

మండలంలోని అప్పన్నపాలెం వద్ద గల జిందాల్ పరిశ్రమ యాజమాన్యం ప్రకటించిన అక్రమ లాక్అవుట్‌ను తక్షణమే ఎత్తివేసి 350 మంది కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు జిందాల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని లక్కవరపుకోటలో గల ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. 57 మంది పర్మినెంట్ కాగా 264 మంది కాంట్రాక్టు పద్ధతిలో సుదీర్ఘకాలంగా పరిశ్రమలో పనిచేస్తున్నారని, కనీసం ఏ విధమైన ముందస్తు నోటీసులు జారీ చేయకుండా, కనీసం ప్రభుత్వానికి సైతం తెలియజేయకుండా అర్ధాంతరంగా పరిశ్రమ మూసివేయడం సరికాదని యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. ఇటీవల జిల్లా డిసిఎల్ కార్యాలయంలో యాజమాన్యం, కార్మిక సంఘాలతో జరిపిన చర్చల్లో ఎసిఎల్ వారు లాకౌట్ చట్టవిరుద్ధమని పరిశ్రమను తక్షణమే తెరిచి కార్మికులకు పనులు కల్పించాలని, లేకుంటే పరిశ్రమ మూసి ఉన్నప్పటికీ పూర్తి వేతనాలు చెల్లించాలని తెలియజేశారన్నారు.

ఈ విషయాన్ని గుర్తించి పరిశ్రమ తెరిపించాలని లాకౌట్ కాలానికి వేతనాలు ఇప్పించి ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిల్లా అప్పలరాజు, సలాది భీమయ్య, నమ్మి చినబాబు, ఈశ్వరరావు లగుడు వామాలు తదితరులు పాల్గొన్నారు.

తంగుడుబిల్లిలో 'బడి బాట'

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మండలంలోని తంగుడుబిల్లిలో బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆ గ్రామంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం రొంగలి సత్యం ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు శివుకు బంగారయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు శివుకు బంగారయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి గ్రామాల్లో 'మన ఊరు మనబడిని -మనమే కాపాడుకుందాం', 'ఎక్కడికో ఎందుకు దండగ -ప్రభుత్వ బడి ఊరిలో ఉండగా' అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తూ వీధి వీధి తిరిగి ప్రజలను చైతన్య వంతులను చేశారు. దనాన్నపేట, కోరాడ పేట, ఏటి అగ్రహారం గ్రామాలకు వెళ్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను కలిసి తంగుడుబిల్లి ఉన్నత పాఠశాలలో చేరమని కోరారు.

నెల్లిమర్ల: గ్రామంలో ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థుల ప్రవేశాలకు ఇంటింటా ప్రచారం

రామభద్రపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలకు ఇంటింటా పండగ వాతావరణంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ తిరుమలప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి బుధవారం వరకు అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అంగన్వాడీలో నిర్ణీత వయస్సు నిండిన పిల్లలకు 1వ తరగతి లోనూ, ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తరగతి పూర్తి చేసుకున్న వారికి 6వ తరగతికి ప్రమోట్ చేసి వారికి అనుకూలంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేరేలా ప్రోత్సాహాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుధ డిపో పెడితే ఆత్మహత్యలే గతి

ప్రజాశక్తి - బొబ్బిలి

ఆయుధ డిపో పెడితే ఆత్మహత్యలే గతి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాడంగిలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఆయుధ డిపోకు వ్యతిరేకంగా బొబ్బిలి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సోమవారం రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపిటిసి ప్రతినిధి అప్పలనాయుడు, రమేష్ మాట్లాడుతూ ఏడాదికి మూడు పంటలు పండే పచ్చని పొలాల్లో ఆయుధ డిపో పెట్టేందుకు చర్యలు తీసుకోవడం అన్యాయమన్నారు. జన నివాసాల మధ్యలో ఆయుధ డిపో పెట్టడం సరికాదన్నారు. సిపిఎం బాడంగి మండల కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ మూడు పంటలు పండే భూములను లాక్కొనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జన నివాసాల మధ్యలో ఆయుధ డిపో పెడితే ఎప్పుడు భయంతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుధ డిపో నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పూసపాటిరేగ

పాడి పరిశ్రమపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. సోమవారం మండలంలోని నడిపల్లిలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల నీటి తొట్టెలను ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పచ్చిక బయల్లు దగ్గర పశువులు నీరు తాగేందుకు నీటి తొట్లను నిర్మాణం చేస్తున్నామన్నారు. పాడి రైతును ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. తమ గ్రామ సమీపంలో చంపావతి నదిలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు సంబందించి బోర్‌వెల్ తవ్వి నీరు పట్టుకుపోతున్నారని నడిపల్లి సర్పంచ్ లంకలపల్లి గాయిత్రి, ఆమె భర్త శ్రీనువాసరావు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో తమ గ్రామంలో నీటి కొరత, ఉప్పునీరు సమస్యలు తలెత్తున్నాయన్నారు. అనంతరం కోనాడ రోడ్డులో గల శ్రీదుర్గామయి డెయిరీ ఆగ్రోఫామ్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పతివాడ శ్రీను, సంకాబత్తుల సత్తిబాబు, బాసి దుర్గ, గుడివాడ జమరాజు, ఇజ్జపు కిరణ్‌కుమార్, ఎంపిడిఒ రాధిక, ఎపిఒ తిరుపతిరాజు పాల్గొన్నారు.

జీవవైవిధ్య పంటలు వేయాలి

ప్రజాశక్తి - వేపాడ

రైతులు జీవ వైవిద్య పంటలను వేసుకోవాలని ప్రకృతి వ్యవసాయం రీజినల్ తిమెటిక్స్ లీడ్ ప్రకాష్ అన్నారు. మండలంలోని నువ్వులలో నవధాన్యాలు సాగు కోసం విత్తనాలను ప్యాకింగ్ చేసి సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నువ్వులలో ఐదు నుండి ఏడు రకాలు పంటలు వేయడం వల్ల వివిధ రకాలు పంటల నుంచి ఆదాయం పొందవచ్చునని చెప్పారు. నువ్వులలో నవధాన్యాలు సాగు వల్ల ఆహార భద్రత ఆరోగ్య భద్రతతో పాటు ఆర్థిక భద్రత కూడా పొందవచ్చునని అన్నారు. రాష్ట్ర ఐసిటి టీమ్ సభ్యులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద నవధాన్యాలు సాగు చేయాలని దీనికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని రైతులతో మమేకమై ముందుకు వెలుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాజీ జెడ్‌పిటిసి కుటుంబానికి బొత్స పరామర్శ

పూసపాటిరేగ: మండలంలోని వెంపడాంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ జెడ్‌పిటిసి పిన్నింటి నిర్మల కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్సీలు బొత్స సత్యనారాయణ, పెనుమత్స సురేష్‌బాబు పరామర్శించారు. వెంపడాం గ్రామంలో వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలువేసి నివాలర్పించారు. అనంతరం ఆమె భర్త పిన్నింటి వెంకట రమణతో ఆకాల మరణానికి గల కారణాలును అడిగి తెలుసుకున్నారు. మీరు కూడా ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని వెంకటరమణకు సూచించారు. మీ నాన్నను ఆరోగ్యంగా చూసుకోవాలని కుమారుడు సర్పంచ్ కుమార్‌కు చెప్పారు. ఆయనతోపాటు నాయకులు శ్రీరాములనాయుడు, బర్రి చిన్నప్పన్న, పతివాడ శ్రీను తదితరులు ఉన్నారు.

ఇంటర్న్‌షిప్ కోర్సు ధ్రువపత్రాలు అందజేత

ప్రజాశక్తి - రామభద్రపురం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు ఇంటర్న్‌షిప్ 2025ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. సోమవారం ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు కార్యక్రమంలో తహశీల్దార్ సులోచన రాణి, ఎంఇఒ తిరుమల ప్రసాద్ విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సులోచనారాణి మాట్లాడుతూ విద్యార్థులకు జీవితంలో కంప్యూటర్ రంగం ఒక భాగం కావాలని భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ కార్యక్రమాలకు అనుగుణంగా ఇప్పటి నుంచి విద్యార్థులు ఐటీ కోర్సులను అభ్యసించాలని సూచించారు. ఎంఇఒ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత వ్యక్తిత్వంతో తమ భవిష్యత్తుకు ప్రణాళికలు చేసుకోవాలని తెలిపారు. ఒకేషనల్ టీచర్లు కిరణ్‌కుమార్, ప్రమీల, హెచ్ఎం కామేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది నాగభూషణరావు, ప్రభాకరరావు, దాలినాయుడు, మురళీధర్‌రావు, రఘురామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని సాలివీధిలో నివాసముంటున్న కొమ్ముకూరి రాజేష్ (40) అద్దెంటిలో ఉరేసుకొని సోమవారం మృతి చెందాడు. మృతునికి భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతునిది విజయవాడ కాగా గత కొంత కాలంగా పూసపాటిరేగలో హోటల్ నడుపుతున్నాడు. ఇటీవల హోటల్ ఆపేసి కాలీగా ఉంటున్నాడు. మూడురోజులు క్రితం భార్య, పిల్లలను తీసుకొని విజయవాడ పుట్టింటికి వెల్లిందని స్థానికులు చెబుతున్నారు. రాజేష్ ఇంట్లో ఉరేసుకొని కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం సుందరపేట సిహెచ్‌సికి తరలించారు. పూసపాటిరేగ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-బొబ్బిలి

మండలంలోని గున్నతోటవలస సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొని మెట్టవలస గ్రామానికి చెందిన కొండపల్లి శ్రీహరి(29) మృతి చెందాడు. సోమవారం సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని రైల్వేపోలీసులు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P. No. 3/2025

Between:
1) Sri Nandam Rama Rao S/o Nandam Tata, Hindu, aged about 44 years, residing at J.S.N. Colony, Bondapalli Village &Mandal, Vizianagaram District, Cell:9182793326.
2) Smt. Nandam Satyavathi, W/o. Nandam Rama Rao, Hindu, aged about 38 years, --- Ditto ---. …Petitioners
And:
Gunnabattula Mahesh and 72 others …Respondents

NOTICE TO RESPONDENT No.1 TO 73
Hearing date: 01-05-2025.

R1) Gunnabattula Mahesh, S/o not known, Hindu, aged about 35 years, residing at Gollalapeta Village, Bondapalli Mandal, Vizianagaram District, Cell:9908401821.
R2) Gunnabattula Shiva, S/o not known, Hindu, aged about 45 years, --- Ditto --, Cell:8096030850.
R3) Muddada Satyannarayana, S/o not known, Hindu, aged about 30 years, --- Ditto ---, Cell:9603006556.
R4) Muddada Appala Swamy, S/o Narayana, Hindu, aged about 38 years, --- Ditto --- Cell:8179378278.
R5) Peethala Appala Naidu, S/o not known, Hindu, aged about 38 years, --- Ditto ---
R6) Bangari Venkata Ramana, S/o Suryanarayana, Hindu, aged about 38 years, residing at Konuru Village, Garividi Mandal, Vizianagaram District, Cell:8500630114.
R7) Eadubilli Appala Naidu, S/o not known, Hindu, aged about 35 years, residing at Chinakada Village, Dattirajeru Mandal, Vizianagaram District, Cell:9492900165.
R8) Datta Krishna, S/o not known, Hindu, aged about 35 years, --- Ditto --- Cell:8309149777.
R9) Eadubilli Krishna Murthy, S/o not known, Hindu, aged about 35 years, --- Ditto --- Cell:7382283548.
R10) Simma Naidu, S/o not known, Hindu, aged about 30 years, residing --- Ditto --- Cell:7893619549.
R11) Ganapathi, S/o not known, Hindu, aged about 40 years, --- Ditto --- Cell:7780484969.
R12) Ch. Lakshman, S/o not known, Hindu, aged about 40 years, --- Ditto --- Cell:7981634068.
R13) Ganesh, S/o C/o Ch. Lakshman, Hindu, aged about 35 years, --- Ditto ---
R14) Chukka Appala Naidu, S/o not known, Hindu, aged about 45 years, residing at Venkatapuram Village, Gajapathinagaram Mandal, Vizianagaram District, Cell:7989291390.
R15) Rama Shankar, S/o not known, Hindu, aged about 45 years, residing at Bodasingipeta Village, Near Court, Gajapathinagaram Mandal, Vizianagaram District, Cell:9440351609.
R16) S. Mouli Raju, S/o not known, Hindu, aged about 30 years, residing at Savaravilli Village, Bhogapuram Mandal, Vizianagaram District, Cell:8919219619.
R17) Dulam Abhinaya, S/o Late Kantharao, Hindu, aged about 30 years, --- Ditto ---, Cell:8142168169.
R18) Bandaru Satyannarayana, S/o Late Bairagi, Hindu, aged about 35 years, --- Ditto --- Cell:9989547738.
R19) Kanuri Veeru babu, S/o not known, Hindu, aged about 40 years, --- Ditto --- Cell:9966015912.
R20) Chukka Satyannarayana, S/o not known, Hindu, aged about 48 years, residing at Kannam Village, Dattirajeru Mandal, Vizianagaram District, Cell:9491312438.
R21) Thotapalli Papa Rao, S/o Late Durga Rao, Hindu, aged about 35 years, residing at Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9963973633.
R22) Thotapalli Karuna, S/o Late Tappalu, Hindu, aged about 41 years, residing at J.S.N. Colony, --- Ditto ---, Cell:6302720942.
R23) Kota Sattibabu, S/o Narayana, Hindu, aged about 45 years, --- Ditto --- Cell:9951502352.
R24) GudeSekhar, S/o not known, Hindu, aged about 30 years, residing at Gangachollapeta Village, Gajapathinagaram Mandal, Vizianagaram District,
R25) Pandranki Suri, S/o not known, Hindu, aged about 60 years, residing at Neyyala Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:8374365519.
R26) Sharabula Devudu, S/o not known, Hindu, aged about 50 years, residing at Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9491841597.
R27) Locharla Balaji, S/o not known, Hindu, aged about 29 years, --- Ditto --- Cell:9885562828.
R28) Konisi Seethamma, W/o Surya Rao, Hindu, aged about 35 years, ---Ditto ---
R29) Patti Rama Krishna, S/o not known, Hindu, aged about 38 years, residing at Chandakapeta Village, Bondapalli Mandal, Vizianagaram District, Cell:9505079462.
R30) Velugula Appa Rao, S/o not known, Hindu, aged about 44 years, ---Ditto --- Cell:7036292525.
R31) Velugula Appala Raju, S/o not known, Hindu, aged about 42 years, ---Ditto ---
R32) Veugula Suri, S/o not known, Hindu, aged about 49 years, --- Ditto ---
R33) Velugula Srinu, S/o Suri, Hindu, aged about 30 years, --- Ditto ---
R34) Vesarapu Appala Naidu, S/o Late Akkayya, Hindu, aged about 45 years, residing at Kantubuktavalasa Village, Mentada Mandal, Vizianagaram District, Cell:8985317612.
R35) Bavirisetty Bangaram, S/o Late Rama Swamy, Hindu, aged about 60 years, residing at J.S.N. Colony, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:7032985425.
R36) Bavirisetty Pydiraju, S/o Late Rama Swamy, Hindu, aged about 40 years, --- Ditto ---Cell:7032985425.
R37) Bavirisetty Pentayya, S/o Late Simhachalam, Hindu, aged about 48 years, --- Ditto --- Cell:8341105865.
R38) Bavirisetty Apparao, S/o Late Rama Swamy, Hindu, aged about 40 years, --- Ditto ---
R39) Kupireddy Ramanamma, S/o Swamy naidu, Hindu, aged about 40 years, --- Ditto --- Cell:7893369989.
R40) Patta Rama Rao, S/o Narasayya, Hindu, aged about 45 years, --- Ditto --- Cell:8074636037.
R41) Kuppa Suryanarayana, S/o Yerrayya, Hindu, aged about 38 years, residing at Yatha Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9989681796.
R42) Kolusu Kondamma, S/o not known, Hindu, aged about 50 years, --- Ditto --- Cell:9052622982.
R43) Kolusu Radha @ Santhosi, S/o not known, Hindu, aged about 35 years, --- Ditto --- Cell:9052622982.
R44) Kolli Yerrayya, S/o not known, Hindu, aged about 45 years, --- Ditto --- Cell:7330713367.
R45) Bavirisetty Ramarao, S/o Late Simhachalam, Hindu, aged about 43 years, residing at Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9963253428.
R46) B. Adinarayana @ Adi, C/o Gorrila Kannayya, Hindu, aged about 35 years, residing at Yatha Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:8639685098.
R47) Peetha Sankaramma, W/o Sanyasi rao, Hindu, aged about 40 years, --- Ditto ---
R48) Chintalapudi Politata, S/o Appa Rao, Hindu, aged about 50 years, residing at J.S.N. Colony, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:8889652042.
R49) Chintalapudi Praveen, S/o Politata, Hindu, aged about 32 years, --- Ditto ---
R50) Chintalapudi Rama rao, S/o Apparao, Hindu, aged about 40 years,---Ditto---
R51) Inaganti Venkata Ramana Murthy, S/o Late Viswanadham, Hindu, aged about 55 years, residing at Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9848132779.
R52) Gedda Adinarayana, S/o not known, Hindu, aged about 45 years, residing at Kapu Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:7702317267.
R53) Bura Pyditalli @ Chanti, S/o not known, Hindu, aged about 35years, residing at Gollala Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:8104469980.
R54) Sunkari Rajeswari, W/o Chinna, Hindu, aged about 35 years, residing at Bandaru Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:7989411417.
R55) Bodanki Ramu, S/o not known, Hindu, aged about 50 years, residing at Puritipenta, Gajapathinagaram Village & Mandal, Vizianagaram District, Cell:9059985775.
R56) Maradana Srinu, S/o not known, Hindu, aged about 50 years, residing at Chinakada Village, Dattirajeru Mandal, Vizianagaram District.
R57) Nanda Ramesh, C/o Mangamma, Hindu, aged about 30 years, residing at Golla Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:8297681192.
R58) Kuppa Gangaraju, S/o not known, Hindu, aged about 40 years, residing at Yatha Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:7981381481.
R59) Shaik Gurra Shahib, S/o Late Bujji, Hindu, aged about 40 years, residing at Bajaru Centre, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9963451631.
R60) Gondela Bujji Babu, S/o not known, Hindu, aged about 35 years, residing at S.C. Colony, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9866810298.
R61) G.V.Ramanamma, S/o not known, Hindu, aged about 35 years, residing at Gittupalli Village, Bondapalli Mandal, Vizianagaram District, Cell:9121132220.
R62) Banduru Manasa, C/o G.V.Ramanamma, Hindu, aged about 35 years, --- Ditto --- Cell:9121132220.
R63) Damodara Pattabhi Rama, S/o not known, Hindu, aged about 50 years, residing at Yatha Veedhi, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9581702709.
R64) M.P. Eswara Rao, C/o Damodara Pattabhi Rama, Hindu, aged about 35 years, --- Ditto --- Cell:8985702351.
R65) Muddada Kamala, W/o Srinu, Hindu, aged about 40 years, residing at Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:
R66) Bandaru Papayyamma, D/o Ramu naidu, Hindu, aged about 40 years, residing at J.S.N. Colony, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9866979945.
R67) Injumuri Suri babu, S/o not known, Hindu, aged about 43 years, residing at Nelivada Village, Bondapalli Mandal, Vizianagaram District, Cell:9492747687.
R68) Shankar Santhosi T.V., C/o Santhosi T.v., Hindu, aged about 50 years, residing at Near Vizianagaram Town, Vizianagaram District, Cell:9581174678.
R69) Devarapalli Appala Raju, S/o Late Ramudu, Hindu, aged about 45 years, residing at J.S.N. Colony, Bondapalli Village & Mandal, Vizianagaram District, Cell:9182217026.
R70) Badiganti PasadaRao, Jagannadha Rao, Hindu, aged about 35 years, --- Ditto --- Cell:8008505011.
R71) Nagireddy Srinu, S/o Not known, Hindu, aged about 45 years, --- Ditto --- Cell:9618035185.
R72) Sangireddy Shiva, S/o Appala Naidu, Hindu, aged about 30 years, residing at Parasam Village, Nellimarla Mandal, Vizianagaram District, Cell:9603227168.
R73) Kottapalli Sarada W/o Srinu Hindu, aged about 38 years, residing at Moyida Narayanapatnam Village, Nellimarla Mandal, Vizianagaram District,Cell:9550636891.

ఇందుమూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, బొండపల్లి మండలం, బొండపల్లి గ్రామము, J.S.N. కాలనీ కాపురస్తులు నందం తాత గారి కుమారుడు అయిన నందం రామారావు మరియు అతని భార్య నందం సత్యవతి తమకున్న అప్పులు చెల్లించలేని శక్తిలేదని తీర్పు చేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జికోర్టు, విజయనగరంలో I.P. No.3/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 01-05-2025దిన ఉదయం గం॥ 10.30 ని॥** పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈపత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

Sri S.MADHU SUDHANA RAO,
Advocate for the Petitioners
Vizianagaram
Mobile: No.9440163944,
9052446888.